ఉచితము

ప్రస్తావించిన బ్లాక్ ఆయిల్ నెం 555 కు



దీలప్పు వాడడంవల్ల నెరసిన మనలు శాశ్వతంగా నల్లబడతాయి. జుట్టు రాలిపోవడం ఆపడమే కాకుండా అందమైన నిగుపాటి ఉంగరాల జుట్టు పెరగడానికి దోహదమవుతుంది. బిట్టరతలను నివారించును. మెదడుకు చల్లదనాన్ని చేకూర్చుతుంది. సుదీర్ఘకాలం నిలవ. ఒక సీసా వెల రు 2-4-0 లు. పూర్తి కోర్సు మూడు సీసాలు రు 5-15-0 లు. ఈ నూనెను గురించి ప్రజలలో ప్రచారం చెయ్యడంకోసం ప్రతి సీసాతోపాటు ఒక ఫ్రీస్క్రిప్షన్ (15 సంవత్సరాలు గ్యారంటీ చెయ్యబడింది.) ఒక లండన్ స్యూగోల్డు ఉంగరం ఉచితంగా ఇవ్వడానికి నిశ్చయించాము.

షరా: వరుసు నచ్చకపోతే ధర పూర్తిగా వాపసు చేస్తాము. మూడు సీసాలు ఒక్కసారి కొనేవారికి పోస్టేజీ ఉచితం. వైగా నాలుగు ఉంగరాలు. 4 గడియారాలుకూడా ఉచితంగా వస్తాయి. వెంటనే త్వరపడండి. ఈ అవకాశం మించితే మళ్ళీరాదు. ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రం జరపండి.

LONDON COMMERCIAL Co.,
P. B. 75, (A,P,M,) AMRITSAR.

మనోహ్లాదమైన చల్లదనము హాయి కలిగించును

బెంగాల్ కెమికల్ వారి

గోల్డెన్ అమ్లా

తలనూనె

దాని నాణ్యత, సువాసన సాటిలేనివి. పుష్కలముగా శిరోజములను పెంచుటకు ప్రశస్తమైనది.

నేటి నుండి వాడటం మొదలు పెట్టండి. పెద్ద షాపులన్నిటిలోను దొరకును.

బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూర్

ఏజంట్లు:
ఎన్. దేశాయ్ గౌండర్ అండ్ కంపెనీ,
41, బందరువీధి, మద్రాసు.

వ్యత్యాసాలు

ఎ. వెంకటరావు

అప్పుడే అతను కాలేజీమెట్లు దిగేడు.

మిస్ 1950 అతన్ని రాచుకుంటూ కాలేజీ మెట్లు ఎక్కింది. ఆమె చేష్టలకు చిరాకుపడుకున్నాడు. కాని ఆమె మిస్ 50 కావడంవల్ల ఏమీ అనలేక పోయాడు. ఆమె కాలేజీలో పాశ్చాత్య వేష భూషా శోభజాలకు వన్నెకెక్కింది. రోజు రోజూ నూతనత్వాన్ని ప్రదర్శిస్తూ ఉంటుంది. కొంతకాలం తోడి విద్యార్థి బృందాలు ఆమెనుగురించి వ్యాఖ్యానించేవారు. కాని ఆమె పూర్తిగ కట్టలు తెగి ఉరవడిగా ప్రవహించే మహాప్రవాహానికున్న స్వేచ్ఛతో బరితెగించింది. ఇంక వారామెను మాచి నోరు మెదపలేకపోయేరు. తత్ఫలితంగా, ఆమెకు మిస్ 50 అనే పేరు సార్థకనామమైంది.

అతను—శ్రీరామమూర్తి. ఈ మధ్యనే ఇంటరు మొదటి సంవత్సరంలో చేరాడు. ముందు అతన్ని గుర్తించి, గది చూచింది మిస్ '50. తన్ను రాచుకుపోతూవుంటే, ఒక్కసారి కళ్ళప్పగించి, త్రుళ్లిపడి, మొగము దించేసుకున్నాడు. ఇతరోసిన విద్యార్థులు తమలోతామే ముసిముసి నవ్వులు వికటంగా నవ్వుకున్నారు. కాని శ్రీరామమూర్తికి జరిగిన తత్తరపాటుకు, సానుభూతిగా, అనునయ వాక్యాలు పలుకుతూ, "మీరు కొత్తగా చేరినట్టుంది. అయ్యో! పాపం!! ఆ అమ్మాయి పేరు మిస్ '50. ఇవిడకు లైసెన్సు యిచ్చేశారు. ఆమె అందర్నీ రాచుకుపోతూఉంటుంది. ఐరావు ప్రతిష్ఠ తన్నవారు, కావలసిన వారు తప్పకు తిరుగుతూ ఉంటారు. ఆమె బి ఏ. మొదటి సంవత్సరము చదువుతోంది" అన్నాడొకతను. "అలాగా" అంటూ అతను తన గదికి వెళ్లిపోయాడు. గది తాళం తీసి, పుస్తకాలు బీరువాలో గిరవాటు వేసి, కుర్చీలో కూలబడ్డాడు. "మిస్ 50 ఎంత అందంగాఉంది. ఎంత ధైర్యంగా ప్రవర్తిస్తోంది. ఎంత చొరవగల మనిషీ! ఎంతికేనా తగింది. మహా ఘటికురాలు. ఇంతకూ "నస్త్రీం స్వాతంత్ర్యమర్హతి!" అనుకున్నాడు. ఆమెను గురించే, తరచి, తరచి, లోతుపాతులు కనుక్కునేందుకే కాలం చిన్తున్నాడు.

మెల్లిగా లేచి, కాళ్లుచేతులు ముఖం కడుక్కొని టీపిన్నపు బయలుదేరేడు.

వారిలో ఒక మేడ కనిపించింది. ఆ యింట్లో నడవలో ఒక అమ్మాయి తడికదీతుతో పేపరు చదువుతోంది. హిందూ స్త్రీ—అందు మళ్లంగా ఉత్తరజాతి స్త్రీకుండవలసిన లక్షణాలన్నీ వున్నాయి. ఆమెతో మిస్ '50 ని పోల్చాడు. మిస్ '50 కూడా ఈ విధంగా ఉంటే ఎంత బాగుంటుందో అనుకున్నాడు.

టీపీ ఒడ్డున కూర్చున్నాడే కాని మనసు మనసులో లేదు. దాన్ని 1950 నుంచి తప్పించలేకపోయాడు. కొంతసేపయాక, హోటలుకువెళ్లి, ఏదో నాలుగు మెతుకులు మైనట్టే కొరికి, బసకు చేరుకున్నాడు. ఆ రాత్రిగూడా అతను మిస్ '50నే రామనామజపం చేస్తూ, కాలం వెళ్లబుచ్చేడు.

మర్నాడు యథాప్రకారం, కాలేజీకి వెళేడు. మిస్ '50 కాలేజీ మెట్లు దిగుతోంది. వారికి దారిచ్చేసినట్లు, అతను ప్రక్కకు తప్పుకున్నాడు: మిస్ '50 ఒక చిన్న చిరునవ్వు విరిచేసి, కొద్ది క్రీగంటి చూపుతో చురుక్కున చూచింది. అంతా క్షణం, అలాగే వెళ్లిపోయింది.

ఇలాగ రెండు మూడు సార్లు వారి దగ్గరా తారస పడడం, అతను తప్పుకొని, క్రోధయిచ్చేసి వేయటమూ, ఆమె చిరునవ్వు నవ్వుటమూ తోటి విద్యార్థుల చప్పట్లు, సక్కబాటలు, కొక్కలు అలుపులు, కుయ్య వస్త్రలు, గుర్రపు పరిహింతలు మన్నగునవని బయలుదేరడంగూడా తలవని తలంపుగ జరిగాయి.

ఈ మధ్యనే అతను మిస్ '50ని ద్వేషించటం మొదలుపెట్టేడు. అతను సైకిలు దిగి ఆమెకు సైదు ఇచ్చేసి, మరీ సైకిలెక్కేవాడు. మిస్. ఇదంతా గమనించింది. ఇదంతా ఒక స్టూడెంటు చూసి, మరునాడు కాలేజీలో "టాం, టాం" ఇశాడు. ఇంక చూసుకోండి! ఇదుగో పులంటే అదిగో తోక అనే విద్యార్థులు శ్రీరామమూర్తి యుంబ్రహ్మణీ, పిరికివాడని, పౌరుషహీనుడని, నోటికివచ్చినట్లు, విమర్శించారు. శ్రీరామమూర్తి ముఖం చిన్నబుచ్చుకున్నాడు. తన్ను ఇంత హీనంగా విద్యార్థులు విమర్శించడానికి మిస్ '50 యే కారణభూతమని నిశ్చయించి, ఆమెను అల్లరి పెడితేగాని తమ కాలేజీ కుర్రవాళ్ళ మధ్య నుడలేదు.

ఇంతలో మిస్ '50 నవంబరు వేషం వేసుకొని వస్తోంది. శ్రీరామమూర్తి దారియివ్వక ఆ దారిలో అడ్డంగా నిలుచున్నాడు. ఏదో అందామనుకున్నాడు. కాని నోటమాట పెకిలిరాందే! కాళ్ళకు కణుకు జబ్బుపట్టుకుంది. తన ధర్మమా అంటూ మిస్ 50 అతనికి డాష్ చేసి, రాసుకుపోలేదు.

మరునాడు నుర్గి కాలేజీ మెట్లదగ్గర మిస్ '50 దర్శన మిచ్చింది. దిగజారిపోతూఉన్న ధైర్యాన్ని గట్టిగ బిగబట్టి, నుంచె చరిచేసుకొని, గొంతుక సంబాళించుకొని, "మిస్ 50కి జై" అన్నాడు ఎలాగో! ఈ సారిగూడా మిస్ '50 చిన్న నవ్వు నవ్వి, తన దారిన తాను వెళ్లిపోయింది. తానే తోడిదొంగలందరితోను జయించానన్న విజయ గర్వం పడ్డాడు కాని, లోలోన, మరునాడు మిస్ '50 ఏమి ప్రతీకారం నుంచి, ఎప్పుడు ఎలా తీర్చుకుంటోందని అతను బోలెడు బాధలు పడుతూ వున్నాడు. గడి చిట్టిలా ఇదే ఆలోచన. మిస్ 50 ఎలాగా కొట్టుకుంటోందో అని తన మనసుగూడా బాధపడేదు. ఇంకర్వరు ఎవ్వరికీ గాలు నుంటుబాటు కాని తీవ్ర మాత్రము — పగబట్టిన త్రాచుపాములాగ — కరిచేస్తుంటుంది. అనుకుంటూ బిగుసుకున్నాడు. మామూలుగ టీపిన్పు పట్టి టప్పుడు పూర్వపు మేడ యిలు నడవలోకి చూసేడు పూర్వపు అమ్మాయి తనమునాటి నవ్వింది. ఎందుకో ఒక్క ఘడియ అక్కడ ఆగుదామనుకున్నాడు. కాని ఎవరైనా చూస్తారనే భయంతో ముందుకు సాగిపోయాడు. హోటలుకు పోయి, భోజనంచేసి, గదికి చేరుకున్నాడు.

దీపం వెలిగించి, పుస్తకం తెరిచాడు. కాని మిస్ 50 అతని దృష్టిముందు తొలగలేదు. ఒక గంటసేపు, పుస్తకం బోర్లించి, మిస్ 50ని మరచిపోవడానికి భగీరథ ప్రయత్నంచేశాడు. కాని ఫలం శూన్యం.

"మూర్తీ! మూర్తీ!!" అంటూ తలుపు తట్టిన కొక స్త్రీ చెయ్యి.

'కొంపతీసి మిస్ 50 కాదుగదా!' అనుకుని, భయంతో దుప్పటి తో తల వరకు నిండా ముసుగు వేసుకొని, పడుకున్నాడు.

"మూర్తీ, మూర్తీ" అంటూ యింకా గట్టిగ బాదుతోంది.

మరి విధిలేక, ఏమైతే అయిందని, "ఎవరు వారు?" అన్నాడు. "నేను మిస్ 50" అంది స్త్రీ కోమలస్వరం. జంపగ, భయపడుతూనే తలుపుతీశాడు. మిస్ 50 లోపలికి వచ్చింది రణవేంకెగా.

అటువంటి సమయంలో మరో అమ్మాయెవరేనాచ్చి, చూటాడే ఎంత హాయిగా ఉండును. ఎంత దర్జా మిస్ హాలంతా వేయి కళ్లతో కలియజూస్తోంది.

"ఎందుకొచ్చేవ్!.....!" అడిగాడు తడబడుతూ.

"ఇందాక అలాగ అన్నందుకు" — అంది నవ్వుతూ.

ఒక కాగితాల కట్టతీసి, చూపింది. అవి అతను వ్రాసినకథలూ, కవుల విషయం ఎడిటర్లుదానిన ఉత్తరాలూనూ.

"కొంపతీసి నువ్వు ఒక కథకుడివి గూడా నా యేమిటి?" అంది అనుమానంగా.

ఎడిటర్లు వ్రాసిన కాగితాన్ని ఇంటుకు పోతూన్నట్లనిపించింది.

"ఏం! కాదూటావా?" అడిగాడు.

"పురుషుడు స్త్రీని గురించి, ఆమె మనస్తత్వాన్ని గురించి, బాగా అర్థం చేసుకొని, గాని, ఎవరూ కథలు వ్రాయలేరు. అంతటివాడిని స్త్రీని చూస్తే హడలుతావేం?"

"నీ ఖర్మగా అని నా కథ ఇంత వరకూ నీలాంటి అపురూప స్త్రీని ఎక్కడో వలపిన అవకాశం లేకపోయింది. దయచూచి, తెలుపు తీసుకుంటావా? తమిస్తావా తమించి వస్తు, శిక్షిస్తావా శిక్షించి మరీ జస్టు. ఛీ! ఏమంటాడబడి—"ఒక మాట, ఒక బాణము, ఒక కత్తి, నీ యిష్టం"—

"అయితే నీ విశ్వవిజయ వ్రాసిన కథలన్నీగూడా, పురుషునికి భయపడి, ఎడారి బ్రతుకు బ్రతికే స్త్రీని గురించే వ్రాశావన్నమాట. ఇంతకూ! నా ఈ చేమ భావములకు మీ కొంటి విద్యార్థులే కారణం."

"ఎట్లాగ"—అన్నాడు.

"మరి విను. నేను మావూరి హైస్కూలులో స్కూలు ఫైనలు ప్యాసయి, ఫస్టు ఇయరుకు ఈ కాలేజీలో చేరేను. త్వరలోనే నాకీ వాతావరణమర్థమయింది. అప్పటినుండి, నేను ఏ సంవత్సరానికి తగ్గట్టు ఆ వేషం మారుస్తూ, వేస్తూ ఉన్నాను. అప్పట్లో నాకు ప్రేమ లేఖలు వ్రాసి, ఈలలు వేస్తూ నా చుట్టూ కంచి గరుడ సేవ చేసే వారందరికీ, ఇప్పుడు నన్ను చూస్తే సింహస్వప్నమనాలి. ప్రస్తుతం నేనే ముందుగ వారిని రాచుకుపోతుంటాను. ఇందుకేందుకు, నువ్వు రోజూ టీచికిపోతూ, ఆ యింటిలోని అమ్మాయినిచూసి, నవ్వుతున్నావు. పలుచిక్కితే మెల్లిగా నీడని నక్కుతావు. నన్నుచూసి కళ్లుఎత్తి, తేరిపార చూడగలిగావా?" అడిగింది ఉద్రేకంతో.

"నవ్వేవని నీకెలా తెలుసూ?" అడిగాడు.

"నేనే! ఆ అమ్మాయిని నేనే, బడిలో ఒక వేషం, బసలో ఒకతీరు, అలాగ! ఏ యిండకా కొడుకు పడతాను,"

"ఆ! ఆ.....ఆ.....!!!"

అడుగుల ద్వారం వైపు వెళ్లే శబ్దం, తరువాత గుభాల్న తలుపు వేసిన శబ్దం ఒక్కసారిగ వినిపించేయి, మిస్ 50 అంధకారంలోకి అదృశ్యమైంది.



కొత్త బులపేట్లు

"నంది అద్వైతం" మార్క్సు చెప్పింది అదే "అర్థకాద్వైతం."

"విశ్వాత్మ యొక్క అద్వైత స్థితికి 'వికారం' కలిగినప్పుడు, "సంసారం" లేక ప్రపంచం యేర్పడుతోంది. జీవికి అంటే వ్యక్తికి విశ్వాత్మ స్థితి గలగటం, అంటే సార్వభౌమస్థితి గలగటం మనవి సంస్కృతి కంతకీ పరమలక్ష్యం.

"ఈ పరమలక్ష్యాన్ని అందుకోవడానికి జరుగవలసిన కర్మకాండ కంతా భౌతిక ప్రపంచమే సాధనభూమి. అంటే కపరత్ గోడా. మార్క్సు చెబుతున్నదీ అదే, అయితే మార్క్సు భౌతిక ప్రపంచమనకుండా అర్థప్రపంచమని ప్రతిపాదించారు.

"కమ్యూనిస్టులకూ, మనకు మధ్యనే సాధనా చతుష్టయం వుంది: (1) చారిత్రక పరిణామ వివేకం (2) వర్గకలహం (3) కార్మిక నియంతృత్వం, (4) కమ్యూనిస్టు వర్గరాహిత్య స్థితిస్థాపనం మన అద్వైత సిద్ధాంతాని కున్న సాధనా చతుష్టయంకూడా యిదేగదరి: (1) నిత్యానిత్యవస్తు వివేకం (2) ఐహికాముష్మిక ఫలభోగవిరాగం (3) శమదమాది షట్కసంపత్తి (4) అప్పుడు "ధీవృత్తి స్వరూప గ్రంథి" అని బ్రహ్మ విద్యప్రాప్తి" అన్నారు.

మొదట్లో అర్జీబ్రా బాగా తప్పిందని కొంత సంయోగించాను. తాని జనుకుంటనే ఈ వేదాంతాన్ని బోధ, సాగటంతో మరింత హడలెత్తిపోయింది. "తమిం చండి! మీరు చెప్పేదేమిటో నాకు అర్థంకావటంలేదు" అన్నాను.

ఆయన కస్సున నారంక చూశారు: "ఏడిసినట్టుంది—అర్థంకాకపోతేయేలా?" —చచ్చినట్టు అర్థంచేసుకు తీరాలి—లేకపోతే ప్రపంచం యా వత్తూ సర్వనాశనమై పోతుంది. తెలిసినవాణ్ణి నేను చెప్పకపోతే, మీరంతా యేంగావాలి— కాసిని మంచినీళ్ళిస్తే, బాగుంగావుంది పోనీ కాఫీ అయినా సరే — ఇంకా చెప్పాల్సిన గ్రంథం బోలెడంత వుంది," అన్నారు.

ఇంకేం అనేదానికు చెడుగోజు; లేకపోతే హాయిగా కాఫీతాగి నిగరెట్టు కాల్చుకుంటున్న తుణంలో, ఇన్నూరెన్సు యేజంటు లాగా ఈ మహాపురుషుడు లోపలికి రావటమంటే యేమిటి?

అసలూ గందరగోళముంతా! యేదో చెప్పాడు! మతి మా, వేదాంతమా, రాజకీయమా, అర్థశాస్త్రమా, మాతృమాటికాస్త? హిస్టరీయా, జాగ్రఫీయా, సైన్సా, జ్యోతిశ్శాస్త్రమా?— ఖగోళశాస్త్రమా?—అర్థంకాక తలపగల గొట్టుకుంటున్నాను. పైగా మొండిచరిని అర్థంచేసుకోకుండా కూర్చుందామంటే: 'అర్థంచేసుకోక పోతే చస్తావ్' అని ఒక చంప శాపం వెకుతూంటిరి.

ఎదిరిమాట వినకపోతే, వాళ్లా మన్ని 'చస్తారు'ని భయపెడతారు. 'కమ్యూనిస్టుల్ని చంపకపోతే మీరు చస్తారు' అని కాంగ్రెస్ వారంటారు. 'కాంగ్రెస్ పెట్టుబడి దారి విధానం నశించకపోతే చస్తారని' కమ్యూనిస్టు లంటారు. ఈ రెండువర్గాల వారిమాటానింటే చస్తారని జయప్రకాశ్; జయప్రకాశ్ మాటవింటే ఆత్మహత్య చేసుకోవటమే నని ఆచార్య రంగా; రంగామాట వింటే యింకే మన్నా వుందా అని మరో జనధిక్కారంగా. ఇంతెందుకు, దినదినం, ఇలాగే కసిందుతూన్నా, మనం మాత్రం చావటంలేదు. ఎవ్వరిమాటా వినపించుకోకుండా, ఇలానే, జీవనమరణ సంధ్యలో అనంతంగా బ్రతుకుతూవుంటాం.

కాఫీతాగి, కొంచెం నుక్క తిప్పుతుని మళ్లా మొదలెట్టారు:

"పరమ శివావతారం తీసుకోండి; 'విభూతి' అంటే భూమి; దాన్నివంటి నిండా పూసుకున్న అవతారం శివుడు; నీళ్ళులేకపోతే భూమి పండదు—అంటే ఐశ్వర్యం పుట్టదు. అందుచేత గంగా నదిని జటాజూటంలో ధరించాడు. వ్యవసాయం స్త్రీపురుష శక్తులు రెండూకలిసి నిర్వహించవలసిన కృషి; అదే అర్థనారీశ్వరతత్వం. అర్థనారీశ్వరుడు తత్వత్రయ మూర్తి: బ్రహ్మ సృష్టికర్త; యే నిర్మాణకార్యానికైనా విజ్ఞానంకావాలి, అందుకే ఆయనభార్య సరస్వతన్నారు. విష్ణువు పోషకుడు; ఉత్పత్తిఅయిన ధనాన్నంతా న్యాయమైన పద్ధతిని ప్రజలకు పంపకం చేస్తూవుంటాడు; అందుకే ఆయనభార్య లక్ష్మీదేవి అన్నారు. వీళ్ళంతా బూర్జువా దేవుళ్ళు కాదు — ప్రోలిటేరియట్ దేవుళ్ళే.

"ఇక, మార్క్సు చెప్పిన 'వర్గద్వేషమంటే యేమిటో చెబుతానువినండి: ఈ ద్వేషం విజ్ఞాన యుతమైందిగా వుండాలి అంటే "విరాగం" గా వుండాలి; అదే 'వర్గవిరాగం' ఎవ్వరేని విధంగా పంచిరించినా పట్టించుకోకూడదన్నమాట.

"మరో పరమరహస్యం చెబుతాను వినండి: మార్క్సు శంకరాచార్యులవారి అవతారమే. ఇద్దరికీ, రవ్వంత కూడా తేడాలేదు. శంకరాచార్యుల వారు వైశాఖశుద్ధ పంచమినాడు పుడితే, మార్క్సు మే 5 వ తేదిన పుట్టారు—ఏంటి తేడా? ఒకరు సన్యాసి; మరొకరు అశ్మసన్యాసి; శంకరులు కావాలని దారిద్ర్యాన్ని తెచ్చుకున్నారు;

మార్క్సు కట్టుకున్న గుడ్డలు కూడా తాకట్టుపెట్టి బ్రతుకు తూండే కూడా తన ఉద్యమం తను. మార్క్సేరు ఒకరు కమ్యూనిస్టు పార్టీలు స్థాపించారు; మరొకరు మఠాలు కట్టారు. ఒకరు "వృతులు" వ్రాశారు. మరొకరు "జీవన ధృతులు" వ్రాశారు.

"ఇద్దరి ఆశయం ఒక్కటే — వర్గరహిత విశ్వ సామ్రాజ్యం యేర్పడాలని ఒకరన్నారు; ద్వైతరహిత విశ్వాద్వైతి స్థితియేర్పడాలని రెండోవారన్నారు. ఇద్దరిది ఒకటేతత్వం—"ఏకత్వసిద్ధి"—నేను చెబుతూన్న "కార్మిక కర్మరాజ్" కూడా ఇదే—ఇదే వాసుదేవిజం"—

మాట్లాడుతూ మాట్లాడుతూ చటుక్కున డొక్కపట్టుకున్నారు: "డొక్కలో నొప్పిసార్! — మరికొంచెం కాఫీ వుంటే యిప్పించండి"—అన్నారు.

కాఫీ తీసుకొచ్చిచ్చాను.

"ఇదుగో చూడండి — కాస్త ఆ డొక్కనొప్పికి మందేమైనా చూసుకుందురూ—దాందుంప తెగిరి 'కార్మిక కర్మరాజ్యం' — తరువాత చూద్దాం అన్నాను. —మనోటి.

మహమ్మద్ ముస్తాఫా బ్రదర్స్
వెక్టై బ్రాండ్ జర్దా-స్నాక్డరీ
141 బాంబాయ్, కాం. రోడ్, మద్రాసు 455

శిల్పచికిత్సకారుల
పుస్తూరు మూలికాతైలము

సాలిన్

పక్షవాతము, కీళ్లనొప్పులు, లెణుపులు మున్నగువాని కమోఘమైనది.

ఆర్మెడెంట్

అద్భుతమైన దంతధావన చూర్ణము
పంటి వ్యాధుల పాలిట వజ్రాయుధము

వ్యాపార పరతులకు:
M/s. Kolvens, 4, Stringer St. Madras 1
UNION TRADING Co. Madras 1

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
కృష్ణా, గుంటూరు జిల్లాలకు,
షా ప్రతాప్‌మల్ అమోలక్‌చంద్ కంపెనీ,
విజయవాడ.

కార్తీక్
అన్నిదగ్గులకు అదొఘమైనది
రేపిజోటా కాంపెనీ

కాలసుగంధితైలం

సమస్త మేహములు, మేహపొడలు, మధుమేహము, పురుషుల చర్మవ్యాధులు, కుష్ఠు, పక్షవాతము, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులకు తుదిమందులో అద్భుతమైనది. 2 పౌండ్లు వాడితే, రోగి బాగుపడి రు. 2-0-0 పోస్టేజి ప్రత్యేకం.

పి. శి. ఏ అండ్ కంపెనీ,
ఆయుర్వేదవనమూలం, పి. బి. నెం. [illegible]



అదేపనిగా వాడితే సరిగా పైకి రూపుదుకు. చిరకాలము మరుపు పేరొందినవి. ఎందువల్ల దీనిపాటిలో గొప్ప సాంకేతిక నైపుణ్యము, విలువ యిమిడియున్నవి.

గడి మారకుండ పరిశ్రమలో యీ మార్పుల మిక్కిలి ఆనందకరమైనవి.



(Size 10½'''. Ref. No. 59752
Rolled gold, 20 microns, stainless steel back, 15 jewels, CENTRE SECOND.
JUDGE Rs. 85/-
Trust ROLEX It's Tested
Sold Everywhere
ASSOCIATED WATCH CO. LTD.
P. O. Box No. 3457, Bombay.
AD-1



FORMER COMPOUNDER NOW A DOCTOR - LANDLORD.

Since 1936, there is steady progress in my life after I became your Devotee. I was a compounder. I am to-day a Doctor having a dispensary and also owe landed property.
27-3-49. (Sd.) Dr. T. Narayanamurthy, Kavutavaram.

This is one of the thousands unsolicited letters

ORIGINALS OPEN FOR INSPECTION



FREE
Illustrated Brochure giving detailed particulars to solve all your problems with testimonials list sent on request.

with NAVAROZI you will succeed in all your legitimate financial deals while special Habibi will aspire you for the right action bringing success in larger undertakings. Do not leave your financial problems at the mercy of 'Fate'.

HABIBULLAH SAHEB
BANDRA — BOMBAY

LET NAVAROZI BE YOUR 'LAKSHMI'



అంగవైకల్యము గలవారికి
మాయ అవయవాలు
ఒకవీజరు, పొత్తికడుపు బెల్టులకు,
మాతో సంప్రదించండి.
పవెల్సు లిమిటెడ్.,
బొంబాయి 4.